ఆర్‌బిఐ/2006-2007/280

డిబిఒడి. నెం. ఎల్ఇజి. బిసి.65/09.07.005/2006-07

మార్చి 6, 2007

అన్ని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు/

అఖిల భారత ఆర్థిక సంస్థలకు

(ఆర్ఆర్‌బి లు మినహా)

ఆర్యా,

**ఋణదాతలకు ఉద్దేశింపబడిన సముచిత విధానాల నియమావళికి సంబంధించిన మార్గదర్శకాలు**

బ్యాంకులకు/ఆర్థిక సంస్థలకు, ఋణదాతల కొరకు సముచిత విధానాల నియమావళిని రూపొందించే నిమిత్తం అనుసరించవలసిన మార్గదర్శకాలను మే 5, 2003 నాడు మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిబిఒడి, ఎల్ఇజి. నెం. బిసి. 104/09.07.007/2002-03 ద్వారా తెలియజేయడమైనది. దయచేసి గమనించండి.

2. పైన పేర్కొన్న సర్క్యులర్ లోని పేరా 2 (1) లో తెలిపిన మేరకు ప్రాధాన్యతా రంగాలకు రూ. 2.00 లక్షలకు మించకుండా మంజూరు చేసే ఋణాలకు సంబంధించిన ధరఖాస్తు ఫారాలు సమగ్రంగానూ, చెల్లించవలసిన ప్రాసెసింగ్ ఫీజులు మరియు ఛార్జీలకు సంబంధించిన సమాచారంతోను, సమగ్రంగా కూడుకొని ఉండాలి. ఆ విధంగా ఉన్నపుడు ఋణగ్రహీత సదరు సమాచారాన్ని ఇతర బ్యాంకులు సంబంధిత అంశాల విషయంలో పాటిస్తున్న విధానాలతో పోల్చి చూసుకొని తగిన నిర్ణయాన్ని తీసుకోవడానికి వీలు కలుగుతుంది.

3. బ్యాంకు వ్యవహారాలలో మేలైన పారదర్శకతను సాధించడానికిగాను ఇప్పటివరకు ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఋణాల మొత్తాలలోని తేడాలతో సంబంధం లేకుండా అన్ని రకాల ఋణాలకు పై నిర్దేశాలను వర్తింపజేయాలని నిర్ణయించడమైంది. ఈ విషయంలో బ్యాంకులు/ఎఫ్ఐ లు బోర్డు ఆమోదంతో ఒక పారదర్శక విధానాన్ని రూపొందించాలని సూచించడమైంది.

4. ఇంతేకాక మే 5, 2003 నాడు జారీ చేసిన, పైన పేర్కొన్న సర్క్యులర్‌లోని పేరా నం. 2(1) (2) ద్వారా, రూ.2.00 లక్షల వరకు ఋణాలు కోరుతూ దరఖాస్తు చేసుకొన్న చిన్న తరహా ఋణగ్రహీతల విషయంలో బ్యాంకులు/ఎఫ్ఐ ల అభిప్రాయాలను అనుసరించి వారి ఋణ

దరఖాస్తులను తిరస్కరించడానికి దారి తీసిన ప్రధాన కారణాలన్ని/ కారణాలను దరఖాస్తుదారులకు లిఖిత పూర్వకంగా తగిన కాలవ్యవధిలోగా తెలియజేయాలి.

5. ఈ అంశానికి సంబంధించిన ఒక సమీక్షలో విధింపబడిన పరిమితులతో సంబంధం లేకుండా క్రెడిట్ కార్డు దరఖాస్తులతో కూడా కలుపుకొని అన్ని రకాలైన ఋణాల విషయంలో బ్యాంకులు/ఎఫ్ఐ లు తమ అభిప్రాయానుసారంగా, ఋణ దరఖాస్తులు తిరస్కరించడానికి దారితీసిన ప్రధాన కారణాన్ని/కారణాలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది.

6. పై నిర్దేశాల ఆధారంగా బోర్డు ఆమోదంతో, సముచిత విధానాల నియమావళిలో అవసరమైన సవరణలను ఏప్రియల్ 30, 2007 లోగా పూర్తి చేయాలి. సవరించబడిన సముచిత విధానాల నియమావళిని (ఫెయిర్‌ప్రాక్టీసెస్ కోడ్) బ్యాంకు/ఎఫ్ఐ యొక్క వెబ్‌సైట్‌లో ఉంచాలి. మరియు ఈ అంశానికి విస్తృత ప్రచారాన్ని చేపట్టాలి.

మీ విశ్వాసపాత్రుడు

(ప్రశాంత్ శరణ్)

చీఫ్ జనరల్ మేనేజర్ - ఇన్‌ఛార్జి